# విద్యార్థులకు డ్రగ్స్, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న గజ్వేల్ పట్టణ ఇన్‌స్పెక్టర్ రవికుమార్

గజ్వేల్, అక్టోబర్ 17( ఆంధ్ర ప్రభ) : గజ్వేల్ పట్టణంలోని గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు గజ్వేల్ పట్టణ ఇన్స్పెక్టర్ వి. రవికుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, షీ టీం బృందం మహిళల రక్షణకై ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు, డ్రగ్ తదితర అంశాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ పిల్లలు బాగుపడితే తల్లిదండ్రులకు అంతకంటే మంచి అదృష్టం ఏదీ ఉండదన్నారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.ట్రాఫిక్ , రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలన్నారు. మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం చట్ట ప్రకారం నేరం అని అన్నారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,, సిద్దిపేట షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సైబర్ నేరాల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరస్తులు పంపే ఏ లింకులు కూడా ఓపెన్ చేయొద్దని, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని అవగాహన కల్పించారు. అనంతరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ ఒక రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందని. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపవద్దని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడుకున్నారని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా ధరించాలని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు , ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగి కాళ్లు చేతులు విరిగిన వారి పరిస్థితి చూస్తే అగమ్యగోచరంగా ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదం మానసికంగా శారీరకంగా ఆర్థికంగా మనిషిని కృంగదీస్తుందని తెలిపారు. ట్రాఫిక్ , రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదం జరిగే అవకాశం ఉండదని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి, అధ్యాపకులు, గజ్వేల్ షీటీం సిబ్బంది శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్‌పై వైద్యారోగ్య సిబ్బందికి అవగాహన



సీపీఆర్‌పై కృత్యాధార చికిత్సను వివరిస్తున్న ఈఎంఆర్ఐ సిబ్బంది

కొండపాక, అక్టోబర్ 17.( ఆంధ్రప్రభ); కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ పర్యవేక్షణలో సిపిఆర్ పై వైద్య ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ 108 అంబులెన్స్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలెట్ రమేష్ లు కార్డియాక్ అరెస్టు సందర్భంగా తీసుకోవాల్సిన అత్యవసర చికిత్సలను వివరించారు. కార్డియో పల్మనరీ రెససిటేషన్ ( సిపీఆర్ ) చేసే విధానాన్ని కృత్యాధారంగా వివరించారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహిద్, జిల్లా కోఆర్డినేటర్ హరి రామకృష్ణ, పిహెచ్సి ఆయుష్ వైద్యాధికారి రజిని, హెచ్ఈఓ రమణ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నేత



మృతుని చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జీడిపల్లి రాం రెడ్డి

గజ్వేల్, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ): భౌతికంగా మనమధ్య లేకున్నా అవయవ దానం చేసి నలుగురు కుటుంబాలలో కమటం ఈశ్వర్ జీవం పోసాడని తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.గజ్వేల్ నియోజకవర్గం లోని వర్గల్ మండలంలోని నెంటూర్ మధిర గ్రామం మాలపల్లి కి చెందిన కమటం ఈశ్వర్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు భవనం పై నుండి కింద పడడంతో తలకు తీవ్రంగా గాయమైంది. హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స చేయించారు. అయినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో కుటుంబీకులు మా ఈశ్వర్ బతికున్నప్పుడు పదిమంది మేలు కోసం తపించేవాడని, చనిపోయే సందర్భంలో కూడా పదిమందికి ఉపయోగపడాలని కోరుకునేవాడని అతని అవయవాలను దానం చేయాలని వైద్యుల దృష్టికి తీసుకెళ్లి శరీరంలోని అవయవాలను దానం చేసి నలుగురికి జీవం పోశారు.. ఈశ్వర్ భౌతికంగా మన మధ్య లేకున్నా అవయవ దానం ద్వారా ఆ నలుగురిలో జీవించే ఉన్నాడని తెలిపారు. అవయవ దానం చేసి స్ఫూర్తినింపారన్నారు. మాలపల్లి లోని ఆయన నివాసంలో చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.. వారి కుటుంబీకులను పరామర్శించడం జరిగింది .పరామర్శించిన వారిలో నాయకులు బండారు స్వామి గౌడ్, ఎంగలి నరేందర్, కల్లెపు నరేష్ కుమార్, కుమార్ తదితరులు ఉన్నారు.

# నేటి బంద్‌ను జయప్రదం చేయండి

- 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ పార్లమెంట్‌లో చట్టం చేయాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

గజ్వేల్, అక్టోబర్ 17 (ఆంధ్ర ప్రభ) : తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ పార్లమెంట్ లో చట్టం చేయాలని చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీసీ సంఘాల నేతలు రౌండ్ టేబుల్ సమావేశం గజ్వేల్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ జనాభాలో 60 శాతం గా ఉన్న బీసీలకు కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయని, దీంతో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, బలహీన వర్గాల వెనుకబడ్డాయన్నారు. తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్ లో చేర్చి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు అసెంబ్లీలో మద్దతు తెలిపారని బంద్ లో పాల్గొంటామన్నారు. నేడు శనివారం గజ్వేల్ నియోజకవర్గంలో జరిగే బంద్ లో ప్రజలు ,వ్యాపారవేత్తలు, విద్యాసంస్థలు సహకరించి స్వచ్ఛందంగా బంద్ చేయాలన్నారు. బీసీల ఉద్యమానికి దళిత బహుజన సంఘాలు మద్దతు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు కళ్యాణ్ కర్ నరసింగరావు, శ్రీను, రామచంద్రం, రాజేశం, ఎల్లయ్య, సందబోయిన ఎల్లయ్య, కన్నయ్య, మోహన్ బాబు, ప్రవీణ్, రమణకర్ ,వినోద్, చిప్పల యాదగిరి, మైసరాములు, పొన్నాల కుమారు ,బింగి స్వామి, మరాటి కృష్ణమూర్తి, గంగిశెట్టి, రాజు, బాకీ స్వామి ,బొంది స్వామి తుమ్మ శ్రీనివాస్, కృష్ణ ఆంజనేయులు, ఐలయ్య, సురేష్, శ్రీనివాస్, శ్రీధర్, కుమార్ స్వామి, వేణు తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్‌లో నినాదాలు చేస్తున్న బీసీ సంఘాల నేతలు

# రాష్ట్ర మహా సభల పోస్టర్ ఆవిష్కరణ

కొండపాక, అక్టోబర్ 17 ( ఆంధ్ర ప్రభ): తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని సిద్దిపేట జిల్లా సిఐటియు సభ్యుడు అమ్మల బాల్ నరసయ్య కోరారు. కొండపాక మండల కేంద్రంలో శుక్రవారం ఈ మేరకు ముద్రించిన పోస్టర్ను పలువురు గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్తు మూడు సంవత్సరాల ప్రణాళికను రూపొందించుకోవడానికి మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరంతరం కార్మికుల కోసం పోరాటం చేస్తున్న సిఐటియు ఆధ్వర్యంలో జరిపే మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

కార్యక్రమంలో జాలిగామ ప్రభాకర్ , నర్సింలు, బర్మ కొమురయ్య, రమణ చారి, రమేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల క్షేత్ర పర్యటన



విద్యార్థులకు అవయవాలపై వివరిస్తున్న కళాశాల ప్రొఫెసర్

గజ్వేల్, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ): వర్గల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా ములుగు మండలం లోని క్షీరసాగర లో ఉన్న హంస హోమియోపతి మెడికల్ కళాశాల ను సందర్శించారు.5 వ తరగతి లో పరిసరాల విజ్ఞానం సబ్జెక్ట్ లోని మన శరీరం లోని బాహ్య అవయవాలు, శరీరం లోని వ్యవస్థలు అనే పాఠ్యాంశాలలోని ముఖ్య అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా కళాశాలకు వెళ్లిన విద్యార్థులు అక్కడి ప్రొఫెసర్ లు మరియు వైద్య విద్యార్థుల సహాయం తో అన్ని విభాగాలకు మరియు ప్రయోగ శాలకు వెళ్లి శరీరం లోని అన్ని భాగాలను ప్రత్యక్షంగా చూసి వాటి విధులు,బాల్యం నుండి అవయవాలు ఎదిగే క్రమం గురించి తెలుసుకున్నారు.విద్యార్థులు తరగతి గదిలో ఉండి నేర్చుకునే విధానం కంటే ఇలా ప్రత్యక్షంగా చూడడం వల్ల ఎక్కువ నేర్చుకునే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయ బృందం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనకయ్య, రజని, మల్లికార్జున్ పాల్గొన్నారు.

# విద్యార్థిని అభినందించిన అదనపు ఇన్‌స్పెక్టర్

గజ్వేల్, అక్టోబర్ 17 (ఆంధ్ర ప్రభ): ఇటీవల ప్రజ్ఞాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్జీఎఫ్ క్రీడల్లో, గజ్వేల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సంతోష్ కుమార్తె పెద్దకోట్ల జయ హాసిని రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. 69 ఎస్ జి ఎఫ్ అండర్ 17 వాలీబాల్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన జయ హాసినిని గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో గజ్వేల్ పట్టణ అదనపు ఇన్స్పెక్టర్ ముత్యంరాజు అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న గజ్వేల్ అదనపు ఇన్‌స్పెక్టర్ ముత్యంరాజు


## శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

సమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-10-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942518290 | గండ్ల శ్రీనివాస్ |
| 2 | జూబ్లీహిల్స్ | 103942518297 | గండ్ల శ్రీనివాస్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్